అడల్ట్స్ ఓన్లీ కథ

కె.కె. భాగ్యశ్రీ

# ఇంత తెలిసియుండి...

ఆంధ్రభూమి దిన పత్రిక ఉగాది కథలపోటీలో ఎంపికైన కథ

''ఎలా ఉన్నాను రాధా.. మన పెళ్లప్పుడు ఉన్నట్లుగా ఉన్నానా లేదా?'' నిలువెత్తు అద్దం ముందు తన సుందర విగ్రహాన్ని పరికించుకుంటూ, ఒళ్లంతా గుమ్మెత్తించే అత్తరు పులుముకుంటూ అడిగాడు ముద్దుకృష్ణయ్య.

నేడో, రేపో షష్టిపూర్తికి వయసు చేరువవబోతున్నా, ఒంటి నిండా యువక రక్తం ప్రవహిస్తున్నట్లుగా, పూలరంగడిలా తయారైన భర్తను చూసి ముసిముసిగా నవ్వింది రాధమ్మ.

తలలో అక్కడక్కడ తొంగి చూస్తున్న పండు వెంట్రుకల మినహా, కుర్రాళ్లకేమాత్రం తీసిపోనంత దృఢంగా ఉన్నాడు ముద్దుకృష్ణయ్య.

''ఎందుకోయ్! నవ్వుతావూ?'' ఉక్రోషంగా అడిగాడు భార్యని.

''తాతగారు కాబోయే తరుణం దగ్గరకొచ్చినా తమరు ఇలా నవ మన్మథుడిలా తయారైతే నవ్వు రాదా మరి!'' పళ్ల బిగువున నవ్వు నాపుకుంటూ అంది రాధమ్మ.

వెంటనే ఆమె ప్రక్కన కూర్చుని సుతారంగా చెంపలు రాస్తూ అడిగాడు ముద్దుకృష్ణయ్య- ''నిజంగా తాతయ్యనయిపోయాననంటావా!''

ఆ మాటల్లో ఏ శ్లేష ధ్వనించిందోగాని ఆ వయసులో కూడా రాధమ్మ చెంపల్లో గులాబీలు విరిశాయి. మనసులో ఏవో మధురస్పందనలు చెలరేగాయి.

''ఛీ పొండి.. ఇన్నేళ్లొచ్చినా సిగ్గులేదు మీకు'' అంది తను సిగ్గుపడుతూ.

భార్య భుజాల మీద చేతులు వేసి దగ్గరగా తీసుకుంటూ ''అలా సిగ్గుపడుతూ ఉంటే.. మన తొలిరాత్రి నాటి కన్నెరాధమ్మలా ఉన్నావు తెలుసా!'' అన్నాడు ముద్దుకృష్ణయ్య.

రాధమ్మ ఇంకా మెలికలు తిరిగింది.

కూర్చుని భార్యతో సరసాలు ఆడుతున్నవాడల్లా హఠాత్తుగా లేచి నిలబడి ''ఉండు రాధా.. అలా బయటకు వెళ్లొస్తాను'' అన్నాడు ముద్దుకృష్ణయ్య తెల్లని గ్లాస్కో పంచె సవరించుకుంటూ.

ఆకాశంలో పూల ఊయలలో ఊగినంత పారవశ్యంలో మునిగితేలుతున్న రాధమ్మ దబ్బున నేల మీదికి పడినంతగా ఉలిక్కిపడిందొక్కసారిగా.


''అలా బయటకెళ్లొస్తాను'' అని అతడంటే, దానర్థం ఆమెకు తెలుసు. అతడు ఎక్కడికి వెళ్తున్నాడో, ఎందుకు వెళ్తున్నాడో కూడా తెలుసు.

అయినా అతడిని అడ్డుకోలేని అశక్తత ఆమెకి.

పదహారేళ్ల వయసులో, అతడి చిటికెన వ్రేలందుకొని ఆ ఇంటి గడపతొక్కింది మొదలు, నేటి వరకు అతడా నియమాన్ని తు.చ. తప్పక ఆచరిస్తూనే ఉన్నాడు.

అతడు వెళ్లేది ఏ గుడికో, గోపురానికో అనుకుంటే అది పొరబాటే.

అతడు అంత రంచను



గా వెళ్లేది ఊరి నడిమధ్యలో ఉన్న పారిజాతమనే స్త్రీ ఇంటికి.

పదహారురోజుల పండుగ పూర్తయిన సాయంత్రమే, విలాసంగా తయారై బయలుదేరిన భర్తను చూసి ఏదో ముఖ్యమైన పనిమీద వెళ్తున్నాడని సరిపెట్టుకుంది రాధమ్మ.

కాని...అంత ముఖ్యమైన ఆ రాచకార్యం ఏమిటో ఆమెకి మరి నాలుగు నెలల తరువాత గాని తెలిసి రాలేదు.

''ఏమిటీ పని?'' అంటూ భర్తను నిలదీసింది.

''చూడు రాధా..పారిజాతమంటే నాకు ప్రాణం. ఎవరినీ కన్నెత్తైనా చూడని ఆమె నన్ను కరుణించి దరి చేరింది. అయినా..నేను నీకేదైనాలోటు చేస్తే బాధపడాలిగాని..నిన్ను మహారాణిలా అందలమెక్కించి చూసుకుంటూంటే నా ఈ చిన్న బలహీనత పట్టుకొని బాధపడ్తావేం'' అని నిర్మొహమాటంగా తన మనసులో మాటని వెల్లడి చేశాడు ముద్దుకృష్ణ.

హతాశురాలైంది రాధ.

పురుటికి పుట్టింటికి వెళ్లినప్పుడు తను మరి భర్త దగ్గరకు వెళ్ళనని మొండికేసింది.

తల్లి ఆమెకు హితబోధ చేసింది. మగవాడు అన్నిరకాల పూవుల మీద వాలి, తీయ తేనియ దండుకొనే గండుతుమ్మెదలాంటివాడని, ఆడదే సహనంతో సర్దుకుపోవాలనీ నచ్చచెప్పింది.

''అతడు బయట తిరగకుండా కట్టడిచేయి చేతనైతే..పరస్త్రీల దగ్గర అతడు కోరుకొనేదేంటో కనిపెట్టి నువ్వే అందించు. అప్పుడైనా మారతాడేమో..చూద్దాం''

తల్లి చెప్పిన సూక్తులను ఆచరణలో పెట్టే పరిణామక్రమంలో ముగ్ధలాంటి రాధ జాణ అయ్యింది. భర్తకు అనుగుణంగా మారి అతడిని అలరించే ప్రయత్నం చేసింది.

అయినా ఫలితం శూన్యం... ముద్దుకృష్ణ తన పని తాను చేసుకుపోతూనే ఉన్నాడు.

అతడు రాధ సమక్షంలో ఉన్నప్పుడు ఆమె మీద తన ప్రేమనంతా కుమ్మరించి ఆమె ఉక్కిరి-బిక్కిరి అయ్యేలా చేస్తాడు. తన పంచప్రాణాలు ఆమె మీదే లగ్నం చేసినట్లుగా ప్రణయామృతాన్ని పంచిపెడతాడు.

చిరుచీకటి పడబోతూంటే షరా మూమూలే.

అతడు మారతాడన్న ఆశతో ఓరోజు ''ఏమండీ..నేను మీకోసం ఎన్నో రకాలుగా మారాను. మీరు సంతోషిస్తే చాలని మీకు నచ్చిన విధంగా ప్రవర్తిస్తున్నాను. కానీ మీరు మాత్రం ఆ పాడు పారిజాతం ఇంటికి పోవడం మానడం లేదు. ఇది నేనెలా భరించగలనండీ'' అడిగింది కళ్లనీళ్ల పర్యంతమవుతూ.

ముద్దుకృష్ణ ఆమెను సందిట్లో పొదవుకొని ఊరడిస్తూ ''పిచ్చిరాధా...రోజూ ఇంట్లో పంచభక్ష్యపరమాన్నాలతో భోజనం చేసే వాడికైనా సరే, మన ఊరి చివర ఎల్లమ్మ పూరిపాకలో, కట్టె పుల్లల మంటపెట్టి కాల్చిన పెనంమీద దోర దోరగా వేగే పుల్లట్లు మీదికి మనసుపోక తప్పదు జీవితంలో ఒక్కసారైనా..దాన్నోసారి రుచి చూడాలని నాలుక పీకుతుంది. అలాగే నేనూ...కాకపోతే నేను రోజూ పారిజాతం దగ్గరకు వెళ్లకుండా ఉండలేనంతే... అర్థం చేసుకో'' అన్నాడు తాను చేస్తున్నది సమంజసమేనన్నంత ధీమాగా.

నిర్ఘాంతపోయింది రాధ. అతడు తనని విందు భోజనంతో పోల్చినందుకు సంతోషించాలో, పొగచూరిన పొయ్యిమీద కాలిన పుల్లట్టులాంటి పారిజాతాన్ని వదలనన్నాడని దుఃఖించాలో తెలియలేదామెకి.

ఈ జన్మలో తాను అతడిని మార్చలేనని నిర్ధారణ కొచ్చేసింది. జీవితంతో రాజీపడి బ్రతకడం మొదలుపెట్టింది.

కాలక్రమేణా నలుగురు బిడ్డల తల్లయిన రాధ, వారిని పెంచి, పెద్ద చేసి, వారి బాగోగులు చూడడంతో 'రాధమ్మ'గా రూపాంతరం చెందింది.

క్రమం తప్పక పారిజాతం ఇంటికి వెళ్లొస్తున్న ముద్దుకృష్ణ మీసాలు, చెంపలు నెరిసి, హుందాగా కనబడుతూ ముద్దుకృష్ణయ్య అయ్యాడు.

కానీ..రాధమ్మ మదిలో చల్లా



## ఎంతైనా కొత్తొక వింత

ఛార్మికిప్పుడు తెలుగులో సినిమాలు లేవు అంటే ఆశ్చర్యంగానే వుంటుంది. అవకాశాలు వస్తున్నా ఆమె వాటిని వెంటనే ఒప్పుకోకపోవడంతో ఆమె సినిమాలకు గుడ్‌బై చెప్పవచ్చనీ, పెళ్లి చేసుకుంటుందనీ రకరకాల వార్తలు వస్తున్నాయి. అయితే పెళ్లంటే నాకు గిట్టదని ఓసారి స్టేట్‌మెంటివ్వడంతో మరేం చేస్తుంది అనుకుంటున్నారు? కానీ ఆమె తెలుగు సినీ ఫీల్డుతో బోర్ కొట్టి కన్నడంలోకి అడుగుపెడుతోందనేది తాజా వార్త. ఆల్‌రెడీ రెండు కన్నడ సినిమాల్లో నటించడానికి ఛార్మి ఒప్పుకుందనేది సినీవర్గాల సమాచారం. మరి అక్కడ ఆమె కొత్త తార గనక అదో క్రేజ్ వుంటుంది సహజంగా.

రిందనుకున్న అగ్నిపర్వతం మాత్రం, అప్పుడప్పుడు బద్దలై వేడి లావాను విరజిమ్ముతూనే ఉంది.

★ ★ ★

''ఎందుకు బంగారం ఏడుస్తున్నావు? అల్లుడు గారేమన్నా అన్నారా?'' సన్నగా రాగాలు తీస్తున్న ముద్దుల కూతురు ఇంద్రజను అడిగింది రాధమ్మ.

## అదంతే మరి!

**పరభాషా తారల్ని నిర్మాతలు ఎంకరేజ్ చేయడం తెలుగులోనే కాదు, ఇతర భాషా సినిమా రంగాల్లోనూ మామూలే. ఇదే విషయమై యువతార ప్రియమణి తమిళ నిర్మాతల మీద తన గుస్సా ప్రదర్శించిందీమధ్య. 'నేను తమిళ అమ్మాయిని. పైగా భారతీరాజా, బాలుమహేంద్ర లాంటి తమిళ దర్శకుల సినిమాల్లో నటించినా కూడా నాకు తమిళ చిత్రాల్లో అవకాశాలు కరువయ్యాయి. ముంబాయి, కేరళ భామలనే తీసుకుంటున్న నిర్మాతలు తమిళ చిత్రాల్లో తమిళ అమ్మాయిలు వుంటే ఎంత బావుంటుందో ఒకసారి ఆలోచించాలి' అంది. తెలుగు అమ్మాయి కాకపోయినా ఆమె తెలుగులో బిజీగా వుండొచ్చన్నమాట. ప్చ్!**

ఏమీ అనలేదు అన్నట్లుగా తలాడించింది ఇంద్రజ.

''మరి మీ అత్తగారు ఏమన్నా కేకలేశారా!'' లాలనగా కూతురు చుబుకం పట్టుకొని ప్రశ్నించింది రాధమ్మ. అంతులేని వాత్సల్యం ఉప్పొంగగా.

''మా అత్తగారు దేవత..నన్ను కాలు క్రింద పెట్టనీయదు'' వెక్కుతూనే వెల్లడించింది ఇంద్రజ.

''మరేమైందే? చెప్పకుండా ఏడిస్తే నాకెలా తెలుస్తుంది?'' కాస్త విసుగ్గా అంది రాధమ్మ.

అంతే..ఇంద్రజ ఏడుపు మరీ ఉధృతమైంది.

జాలి ముంచుకొచ్చింది రాధమ్మకు.

ముగ్గురు మగ బిడ్డల తరువాత పుట్టిన గారాల తనయ ఇంద్రజంటే తల్లిదండ్రులిద్దరికీ ఎంతో అపురూపం.

మగపిల్లలు పెద్ద-పెద్ద చదువులు చదివి దేశాంతరాలు పట్టిపోతే, కళ్లముందే కూతురుండాలని భావించి, ప్రక్క ఊరి సర్పంచ్ అయిన పరంధామయ్య ఏకైక కుమారుడు అజయ్‌కిచ్చి పెళ్లి చేశారు.

అజయ్ అందగాడు, బుద్ధిమంతుడు, అగ్రికల్చరల్ బి.ఎస్సీ. చదివి నూతన వ్యవసాయ పద్ధతులన్నీ ఆకళింపుచేసుకొని తండ్రికున్న ఇరవై ఎకరాల పొలాన్ని, యాభై ఎకరాల సుక్షేత్రంగా విస్తరింపజేసిన ఘనుడతడు.

ఇంద్రజ అతడి ఆరోప్రాణం. ఆమె కనుసైగ చేస్తే చాలు పరుగు-పరుగున వచ్చి ఆమె ఎదుట వాలతాడు. ఆమె చిరుదరహాసం చిందిస్తే అది సమ్మోహనాస్త్రంలా పనిచేసి అతడిని మైకంలో ముంచి మత్తెక్కిస్తుంది.

ఇద్దరికీ పెళ్లయ్యి ఆరునెలలు కావస్తోంది. ఈనాటివరకు ఆమె కంట ఒక్క నీటి ముత్యమైన జాలువారనీయక భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నాడు అజయ్.

కానీ..ఏడుపంటే ఎరుగని ముద్దుల కూతురు, నేడు ఇలా కంటతడి పెట్టడం చూసి రాధమ్మలోని తల్లి మనసు తల్లడిల్లిపోయింది.

ఎంతోసేపు బుజ్జగించి, బ్రతిమాలి అడిగిన మీదట నోరు విప్పింది ఇంద్రజ. రాధమ్మ నిర్ఘాంతపోయి, మళ్ళీ చరిత్ర పునరావృతమైనందుకు కలవరపడింది. గుండె మోయలేనంత భారమైంది.

తన ఖర్మకాకపోతే..తన పరిస్థితే కూతురికీ ఎదురవ్వాలా!

తన తల్లి స్థానంలో తనుండి ముద్దుల పట్టికి సుద్దులు చెప్పవలసిన దుర్గతి పట్టింది. ఇదంతా తన తలరాత.

మనసుదిటవు చేసుకుని, సర్దుకు పొమ్మని కూతురికి చెప్పింది రాధమ్మ.

''అమ్మా..భర్త పరస్త్రీ వ్యామోహంలో పడి కొట్టుకుంటూంటే..ఆలి ఎంతగా అల్లాడుతూందో ప్రత్యక్షంగా అనుభవించిన దానివి నువ్వు...ఇప్పుడు నీ కూతురు అదే సమస్యతో సతమతమవుతూంటే..ఇలా స్పందించడం న్యాయమేనా!'' ఇంద్రజలో విషాదం అంబరాన్ని తాకింది.

''మరేం చెప్పనే...తగువులాడి వీధికెక్కమని చెప్పనా! ఇద్దరూ ఒకరినొకరు కావాలని పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడు అల్లరి చేసుకుంటే నష్టపోయేది ఎవరు?'' బరువుగా పలికింది రాధమ్మ.

''నువ్వు పాతకాలం దానివి...మొగుడు తప్పు చేస్తూంటే మరేమీ చేయలేక చేతులు ముడుచుక్కూర్చున్న అసమర్ధురాలివి. కాని నేనలా కాదు..మొగుడు ఇంకో ఆడదాని వలలో చిక్కుకుంటే చూస్తూ ఊరుకోవడానికి నేను ఆనాటి పిచ్చి రాధని కాదు. అజయ్ తన తప్పు తెలుసుకొని దిద్దుకున్నాడా సరే. లేకపోతే అతడికి నాకు రాం..రాం..నేనూ చదువుకున్నాను. నా బ్రతుకేదో నేను బ్రతకలేకపోను'' ఏడుపు ఆపేసి నిబ్బరంగా చెప్పింది ఇంద్రజ.

ఆమె తెగింపునకు ముక్కున వేలేసుకుంది రాధమ్మ.

''సరే..సరే..నువ్వంత దూరంపోమాకు..మీ నాన్న గారితో విషయం చెప్పి అల్లుడితో మాట్లాడమంటాను...సరేనా'' అంది



కూతురు అన్నంత పనీ చేస్తుందేమోనన్న భయంతో.

శాంతించింది ఇంద్రజ.

అయితే రాధమ్మ నోరు తెరచి భర్తతో ఈ విషయాలేమీ చెప్పనవసరం లేకపోయింది.

కూతురి కాపురంలో ఎలాంటి సంక్షోభం చెలరేగిందో అతడు స్వయంగా విని తెలుసుకున్నాడు. ఎందుకో అతడి హృదయంలో కలుక్కుమందొక్కసారిగా.

భార్య ఈ విషయం తన చెవిన వేయకుండానే అల్లుడితో సంభాషించాలని బయలుదేరాడు ముద్దుకృష్ణయ్య.

★ ★ ★

''రండి రండి మామయ్యగారూ... ఏమిటిలా ఎండనపడి వచ్చారు'' ఆదరంగా పలకరిస్తూ ఎదురెళ్లాడు డైరీ ఫారంలోని గేదెలకు దగ్గరుండి మేత వేయిస్తున్న అజయ్.

అక్కడికి కనుచూపు దూరంలో పచ్చగా పండిన వరిపొలాలు ప్రకృతికే అందాన్నిస్తున్నాయి. మరికాస్త దూరంలో విరగకాసిన మామిడితోట, నిండాకాయలతో బరువుగా వంగిన కొబ్బరిచెట్లు చూపరులకు కనువిందుచేస్తున్నాయి.

అక్కడే ఉన్న పట్టెమంచం వాల్చి, దానిమీద దుప్పటి పరిచి మామగారిని కూర్చుండబెట్టాడు అజయ్. లేత కొబ్బరిబోండాం ఒకటి కొట్టియ్యమని పాలేరుని పురమాయించాడు.

కాస్త మాట-మంతీ జరిగాక విషయమెలా కదపాలో అర్థంకాక తటపటాయించిన మీదట నోరు తెరిచాడు ముద్దుకృష్ణయ్య.

''అమ్మాయి మా ఇంటికి వచ్చేసింది బాబూ''

''నే వెళ్లమనలేదే'' అన్నాడు అజయ్.

''నువ్వెళ్లమని ఉండకపోవచ్చు. కానీ ఆమె తనంతటు తానుగా గడప దాటేందుకు కారణమయ్యావు'' ధైర్యం కూడగట్టుకొని అడిగాడు ముద్దుకృష్ణయ్య.

''అలా అని మీ అమ్మాయి చెప్పిందా'' వ్యంగ్యంగా అడిగాడు అజయ్.

''ఆడపిల్ల మనసు కష్టపడినపుడు ఏ విషయమైనా చెప్పుకొనేది అమ్మ-నాన్నలతోనే కదా బాబూ'' దీనంగా అడిగాడు ముద్దుకృష్ణయ్య.

''ఇంతకీ ఏం చెప్పిందేవిటి? మీ అమ్మాయి'' పుల్లవిరుపు మాటలు విని తల్లడిల్లాడు ముద్దుకృష్ణయ్య.

సంశయిస్తున్నట్లుగా చూసి ''నువ్వు ...పట్నంలో ఎవరో అమ్మాయిని'' మాట పూర్తి చేయలేక ఆగిపోయాడు.

అజయ్ ముఖం అప్రసన్నంగా మారింది. 'గంధసొంగుడవైన నువ్వు నన్నీ ప్రశ్నవేయడానికి తగినవాడవేనా' అని ప్రశ్నిస్తున్నట్లుగా తోచాయి అతడి చూపులు.

''అవును మామయ్యా... అప్పుడప్పుడు నేను పట్నంలో అమ్మాయిల దగ్గరకు వెళ్తూంటాను.. ఇందులో తప్పేముంది?'' నిర్లక్ష్యంగా అన్నాడు అజయ్.

''దానివలన అమ్మాయి బాధపడుతోంది. నీకు తెలుసుగా.. ఇంద్రజ ఏడవడం ఇప్పటివరకు చూడలేదు నేను.. అయినా దానికేం తక్కువ? బంగారు బొమ్మలా ఉంటుంది'' అడిగాడు ముద్దుకృష్ణయ్య.

''మా అత్తగారూ బంగారు బొమ్మే కదా మామగారూ'' అన్నాడు అజయ్ అదోలా నవ్వి.

'అయినా మీరు పారిజాతం పొందు కోసం ఆరాటపడలేదూ' అన్న దెప్పిపొడుపు అంతర్లీనంగా ధ్వనించింది అతడి మాటల్లో.

బుర్ర భూమిలోకి క్రుంగిపోయింది ముద్దుకృష్ణయ్యకి.

నిజానికి తనకి అతడిని ప్రశ్నించే అర్హతలేదు. అయినాసరే అల్లారుముద్దుగా పెరిగిన గారాల తనయ కంట కన్నీరు చిందడం చూడలేక ఇలా వచ్చాడు.

మగడు ఇంకో ఆడదాని వలలో చిక్కుకుంటే మగువపడే ఆవేదనేంటో ఇప్పుడు తెలిసొస్తోంది అతడికి. మొగుడు సరసుడవ్వాలని ప్రతి మగువా ఆకాంక్షిస్తుంది, కానీ ఆ రసికత తనకు మాత్రమే పరిమితమవ్వాలని ఆశిస్తుందనీ అర్థమవుతోంది అతడికి.

ఆనాడు భార్య అభ్యర్థన అతడిని అణుమాత్రం కదిలించలేకపోయింది. ఈనాడు కూతురి ఆక్రోశం గుండెని కరిగించివేసింది.

''నా కూతురు నీకేమైనా లోటు చేసిందా బాబూ'' బిడియపడుతూనే అడిగాడు ముద్దుకృష్ణయ్య.


''మీరు భలేవారే మామయ్యా. అలాంటిదేం లేదు. ఇంద్రజ అన్నివిధాల నాకు అనుకూలవతి'' అన్నాడు అజయ్ చిరునవ్వు నవ్వి.

''మరి!'' అయోమయంగా అడిగాడు ముద్దుకృష్ణయ్య.

ఈసారి భుజాలు కదిలేలా విరగబడి నవ్వాడు అజయ్ ''మీరింత అమాయకులనుకోలేదు మామయ్యా.. ఇల్లాలు ప్రతిరోజూ మనం ఆసక్తిగా తినే షడ్రసోపేతమైన విందు భోజనం లాంటిది. ప్రియురాలు.. ఫైవ్‌స్టార్ హోటల్లో పింగాణీ ప్లేట్లో తినే పిజ్జాలాంటిది. సంప్రదాయ సిద్ధమైన భోజనం తిని తిని విసుగేసినపుడు... ఫాస్ట్‌ఫుడ్ రుచి చూడడంలో తప్పులేదు కదా మామయ్యా. ఏ మనిషైనా వెరైటీ కోరుకోవడం సహజమే'' అన్నాడు.

## అప్పుడే పెళ్లేంటి?

**తెలుగు నుంచి తమిళ రంగానికి వెళ్లిన బెంగాలీభామ రీమాసేన్ ఇప్పుడు క్రేజీ హీరోయిన్. కానీ ఎక్కువగా సినిమాలు ఒప్పుకోకపోవడంతో ఆమె త్వరలోనే పెళ్లి చేసుకోబోతోందని గుసగుసలు బయల్దేరాయి. దానికి వెంటనే రీమా రెస్పాండ్ అయింది. 'నాకు అప్పుడే పెళ్లేంటి? నేను సినిమాల ఎన్నికలో చాలా జాగ్రత్తగా నిర్ణయం తీసుకుంటున్నాను. ఇంకా నా మనసు దోచుకున్న మనిషి నాకు తారసపడలేదు. కాబట్టి ఇప్పుడప్పుడే నా పెళ్లి వూసులేదు' అని తేల్చిపారేసింది రీమా సేన్.**



నివ్వెరపోయాడు ముద్దుకృష్ణయ్య.

'ఇన్నేళ్లుగా పారిజాతం చుట్టూ తిరుగుతున్నావు..ఈపాటి కూడా తెలియదా!' అని వెటకరిస్తున్నట్లుగా ఉన్నాయి అజయ్ ముఖకవళికలు.

తనకీ శాస్తి జరగాల్సిందే. ఇన్నాళ్లుగా తన భార్య చవిచూస్తున్న మానసిక హింస నేడు తన కూతురు కూడా అనుభవిస్తోంది. ఆనాడు రాధ పడిన రంపపుకోత తెలుసుకోకుండా తన ఇష్టానికి తాను ప్రవర్తిస్తూ వస్తున్నాడు.

తను పరస్త్రీని పుల్లట్టుతో పోలిస్తే, తన అల్లుడు ఫాస్ట్‌ఫుడ్‌గా అభివర్ణించాడు.

తప్పు చేస్తూ దాన్ని సమర్థించుకు వస్తున్న తనకు అతడిని నిలదీసే అర్హతలేదు. కానీ..ఇంద్రజ కన్నీరు తుడవడానికి నయానో-భయానో అతడి దారి మళ్లించాల్సిన బాధ్యత తనమీద ఉంది.

''అది కాదు బాబూ...అసలే రోజులేం బాగాలేవు..అడ్డమైన తిరుగుళ్లు తిరిగితే ఆరోగ్యం పాడవుతుంది. 'ఎయిడ్స్' మహమ్మారి పొంచి ఉంది కూడా. సుఖాలకన్నా ముందు ఆరోగ్యం ముఖ్యం కదా!'' తెలివిగా అల్లుడిని బెదిరించాననుకున్నాడు ముద్దుకృష్ణయ్య.

అజయ్ విలాసంగా నవ్వి ''మీకా భయం అవసరం లేదు లెండి. నేవెళ్లేది హైక్లాస్ కాల్ గరల్స్ దగ్గరికి. వాళ్లు అన్ని రకాల జాగ్రత్తలూ తీసుకుంటారు..కనుక డోంట్ వర్రీ ఎబౌట్ మి'' అన్నాడు మామగారి ప్రక్కనుండి లేస్తూ.

'చెప్పింది చాలు..ఇక దయచేయండి' అన్న సందేశం అతడి మాటల్లో వినిపించింది.

అంతేకాదు. 'ఇన్ని విషయాలు తెలిసిన లోకజ్ఞులు..మీరే ఇలాంటి పనులకు పాల్పడితే ఎలా?' అన్న మందలింపు కూడా సుస్పష్టంగా గోచరించింది అజయ్ వైఖరిలో.

చేసేదేం లేక నిస్సహాయంగా వెనుదిరిగాడు ముద్దుకృష్ణయ్య.

ఇంద్రజని ఎలా ఓదార్చాలో..ఆమె కాపురాన్ని ఎలా నిలబెట్టాలో అర్థం కాలేదతడికి. గురివిందగింజకి ఇంకొకరికి నీతులు చెప్పే యోగ్యత లేదని అవగతమౌతోందతనికి.

★ ★ ★

గడిచిన మూడు రోజులుగా భర్త సాయంత్రం వేళల బయటకు వెళ్లక పోవడం గమనించిన రాధమ్మ ఆశ్చర్యపోయింది. ప్రతి రోజూ తూర్పున ఉదయించే సూర్యుడు గతి తప్పి పడమర నుదయిస్తాడేమోగాని తన మొగుడు మాత్రం పారిజాతం సన్నిధికి పరుగులు తీయక పోవడం విచిత్రమే మరి!

''ఏం? మూడు రోజులై 'అలా బయటకు వెళ్లడం' మానేశారు?'' అడిగింది రాధమ్మ అన్యమనస్కంగా కనిపిస్తున్న భర్తను.

ఆమె తనని అవహేళన చేస్తోందేమోనన్న అనుమానంతో భార్య ముఖంలోకి పరిశీలనగా చూశాడు ముద్దుకృష్ణయ్య. రాధమ్మ వదనం ప్రశాంతంగానే ఉంది.

''నన్ను క్షమించు రాధా..ఇన్నాళ్లుగా నిన్ను క్షోభ పెట్టాను. రాముడికి ఒకే సీత ఉండాలని తెలుసుకున్నాను'' భార్యని పట్టుకు బావురుమన్నాడు ముద్దుకృష్ణయ్య.

రాధమ్మ సంభ్రమానందాల జడివానలో తడిసి ముద్దైంది.

జీవితంలో మారడనుకున్న భర్త ఇలా క్షమాపణలు కోరితే ఆశ్చర్యంకాక మరేంటి కలుగుతుంది?

''నీమీదొట్టు..ఇకమీద ఆ పారిజాతం ఇంటికి పోను'' అన్నాడు ముద్దుకృష్ణయ్య శపథం చేస్తున్నట్లుగా.

ఆనందంగా నవ్వింది రాధమ్మ. కాస్త ఆలస్యంగానైనా శ్రీరాముడిగా మారాడు తన పతిదేముడు. తనకంతే చాలు. తృప్తిగా నిట్టూర్చిందామె.

అదే రోజు ఇంకొక సంతోషకరమైన వార్త ఆమె చెవులపడింది.

ఆ మర్నాడు పెళ్లాన్ని వెంటపెట్టుకుపోయేందుకు వస్తానని కబురుచేశాడు అజయ్.

అన్నట్లుగానే విచ్చేసిన అల్లుడికి అతిథిమర్యాదలు ఘనంగా చేశారు ముద్దుకృష్ణయ్య దంపతులు.

ఆ రాత్రి తను సింగారించుకుంటూ తల్లి తలలో కూడా విరజాజి పూలదండ తురిమింది ఇంద్రజ.

''చాల్లేవే..నాకెందుకీ సోకులు..అల్లుడేమనుకుంటాడూ'' లోపల ఇష్టంగానే ఉన్నా బయటకు బిడియం నటించింది రాధమ్మ.

''అజయ్ ఏమీ అనుకోడులే అమ్మా..ఈ వయసులో కూడా అత్తమామలు ఇంత ఉత్సాహంగా ఉండడం చూసి ముచ్చట పడతాడు'' అల్లరిగా అంది ఇంద్రజ.

ఆమె తల మీద మొట్టి ''భడవా..మాటలు నేర్చావు..అల్లుడొచ్చి నిన్ను తీసుకెళ్లడం సంబరంగానే ఉంది. ఇప్పుడిప్పుడే దార్లోపడుతున్న అతడితో వాదులాడ్డం మానుకో'' సూచనలు చేసింది రాధమ్మ.

''దారితప్పితేకదా దారిలో పడడానికి..'' అంటూ గడసుగా నవ్వి ''అజయ్ కోతివేషాలు వేస్తే నేనూరుకుంటాననుకుంటూన్నావేమో..ఉతికి ఆరేస్తాను. అతనింకో ఆడదాని ముఖం చూసే సాహసం చేస్తే కాళ్లు చేతులు విరిచి మూలకూర్చోబెట్టనూ'' అపరకాళికలా హూంకరించింది ఇంద్రజ.

''మరి! అతడేదో..పట్నంలో..'' అయోమయంగా అడిగింది రాధమ్మ.

''అది..అమ్మ వ్యధ తీర్చేందుకు ఈ అమ్మాయి ఆడిన నాటకం..సూత్రధారి మీ అల్లుడే సుమా!'' గలగల నవ్వింది ఇంద్రజ.

రాధమ్మ నోరెళ్ల బెట్టింది. అసాధ్యురాలైన కూతురుని మురిపెంగా చూసింది.

''అవునమ్మా..జ్ఞానం వచ్చిన దగ్గర్నుండి నాన్న ప్రవర్తన, నీ ఆవేదన అన్నీ గమనిస్తూనే ఉన్నాను. ఆయనకు బుద్ధి చెప్పేటంతటి వయసు, విజ్ఞత నాకు లేకపోయాయి అప్పట్లో..చంద్రుడిలో మచ్చలా నాన్నగారికి చెడ్డ పేరు తెచ్చిపెట్టిన ఆ వ్యసనాన్ని ఎలాగైనా మానిపించాలనిపించింది. అదును కుదిరింది. ఆయన మారారు. ఆనాడు భార్యకి తాను కలిగించిన మనస్తాపం నేడు కూతురి కెదురయ్యేసరికి తట్టుకోలేకపోయారు నాన్న. అసలుకన్న వడ్డీ ముద్దు కదా..నా పాచిక పారింది. నాన్నకి పారిజాతం పట్ల వ్యామోహం తీరింది'' సంతోషంతో ఇంద్రజ కన్నులు ఇంద్రనీలమణుల్లా తళ-తళలాడాయి.

కళ్లలో నీళ్లు నిండగా కూతురి నుదుటిమీద ముద్దుపెట్టుకుంది రాధమ్మ.

★ ★ ★

''థాంక్స్ అజయ్..నాన్నగారిలో మార్పు తేవడం కోసం లేని నిందను నీ మీద వేసుకున్నావు'' ప్రేమగా తన దరి చేరిన ప్రియవల్లభుడితో అంది ఇంద్రజ.

''నిందని నువ్వే అంటున్నావుగా..అయినా నా మనోహరి మనోవ్యథ నాది కాదా...అందుకే నీకు కోపరేట్ చేశాను. కానీ నువ్వు నాకు చాలా బాకీపడ్డావమ్మాయ్!'' చిలిపిగా ఆమె పెదవుల మీద తన పెదవులాన్చాడు అజయ్.

''బాకీనా!'' ఆశ్చర్యంగా అడిగింది ఇంద్రజ.

''అవును..నాలుగు రోజులపాటు ఇక్కడ ఉండిపోయి నన్ను పస్తులు పడుకోబెట్టావు. ఈ నాలుగు రాత్రుల సరసమంతా బాకీయేకదా!'' అన్నాడు అజయ్ చేతులతో ఆమె ఒంపుసొంపులను పరామర్శిస్తూ.

మత్తుగా చూస్తూ అతడిని పెనవేసుకొని ''నాలుగు రాత్రుల విరహం ఈ ఒక్క రాత్రిలోనే తీర్చేసుకోండి..నే కాదన్నానా!'' అంది ఇంద్రజ అతడి చెవికొరుకుతూ.

''హుర్రే..'' అంటూ అరచి బాకీ చెల్లవేసుకునే ప్రయత్నంలో పడ్డాడు అజయ్ అపర వాత్స్యాయనుడిలా.

ప్రక్కగదిలోని పాతదంపతుల ప్రణయకేళి కూడా రసకందాయంలో పడింది..సరిగ్గా అప్పుడే..

☆